

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


రేపటి నుంచి మూడురోజులు
**ప్రజావేదిక రద్దు**
14 నుంచి యథావిధిగా అర్జీల స్వీకరణ
5

**గోడౌన్‌లో భారీఎత్తున రేషన్‌బియ్యం నిల్వలు**
ద్వారంపూడి బినామీల అడ్డాలో
బయటపడ్డ మాఫియా
8



# జమిలి'కే ఓటు

- 'వన్ నేషన్... వన్ ఎలక్షన్'ను బలపరుస్తాం
- ఒకేసారి ప్రక్రియ పూర్తయితే.. తరువాత అభివృద్ధిపై దృష్టి పెట్టొచ్చు
- మోదీ నాయకత్వంపై నమ్మకానికి హర్యానా ఫలితమే గీటురాయి
- సంక్షేమం, అభివృద్ధికే ప్రజలు పట్టం
- 2047నాటికి భారత్.. అన్ని రంగాల్లో అగ్రగామి
- రెండు రోజుల ఢిల్లీ పర్యటన సత్ఫలితాలిచ్చింది
- వెంటిలేటర్‌పైవున్న రాష్ట్రానికి ఆక్సిజన్ అదిగా
- వరద సాయంపై వైసీపీ ప్రేలాపనలు సిగ్గుచేటు
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు

- వివరాలు 2 లో..

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ -నినాదంతో కంపెనీలను ఆహ్వానిస్తున్నాం. ఈ నినాదంతోనే -పెట్టుబడులకు అత్యుత్తమ వాతావరణాన్ని కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని చెప్తున్నాం. బిజినెస్‌లో ఏపీని దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు మేము చేస్తున్న కృషికి నిదర్శనమే -టీసీఎస్. విశాఖ సాగరతీరానికి టాటా గ్రూప్‌నుంచి వస్తోన్న మణిపూస - భవిష్యత్ పెట్టుబడులకు ఓ మైలు స్టోన్.

24 గంటల క్రితం - బిగ్ అనౌన్స్‌మెంట్ ఇవ్వబోతున్నా, వెయిట్ చేయండి అంటూ ఊరించి ఆసక్తి రేకెత్తించిన ఐటీ మంత్రి నారా లోకేష్.. చెప్పినట్టుగానే బిగ్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేశారు. విశాఖ సాగర తీరానికి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌ని తీసుకొచ్చి.. 10,000 మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్టు ప్రకటించారు. ఈ ప్రకటన తనకు సంతోషాన్నిస్తుందని అంటూనే.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదంతో ఏపీ ప్రఖ్యాత కంపెనీలను స్వాగతిస్తోందని ప్రకటించారు. లులు, ఒబెరాయ్, బ్రూక్ ఫీల్డ్, సుజలాన్ తర్వాత.. ఏపీకి యువనేత నారా లోకేష్ ఇస్తోన్న సర్‌ప్రైజ్ గిఫ్ట్ -టీసీఎస్!



# యస్.. టీసీఎస్

## విశాఖ సాగరతీర హారంలోకి మరో మణిపూస

- బిగ్ సర్‌ప్రైజ్‌ను ప్రకటించిన ఐటీ మంత్రి
- టాటా గ్రూప్‌ని ఒప్పించి రప్పించిన యువనేత
- కన్సల్టెన్సీ సర్వీస్ ద్వారా 10 వేల ఉద్యోగాలు
- చంద్రశేఖరన్‌తో నిన్నటి భేటీ వెనుక అంతర్యమిదే
- ఈవీ, ఏరోస్పేస్, స్టీల్, టూరిజం రంగాల్లోకి పెట్టుబడులు
- అవకాశాలను పరిశీలిస్తామన్న టాటా గ్రూప్
- అప్పుడు.. లులు, ఒబెరాయ్, బ్రూక్ ఫీల్డ్, సుజలాన్
- ఇప్పుడు టీసీఎస్‌తో ఏపీకి లోకేష్ భారీ గిఫ్ట్
- ఐటీ హబ్‌గా జవసత్వాలు పుంజుకుంటున్న విశాఖ
- ప్రఖ్యాత కంపెనీల పెట్టుబడులకు గమ్యస్థానంగా ఏపీ

4 లో

## దుర్గమ్మకు సారెచీర సమర్పించిన సీఎం



బుధవారం పవిత్రమైన మూలా నక్షత్రం రోజున సరస్వతీ అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గమ్మకు సారెచీర సమర్పించేందుకు వెళ్తున్న ముఖ్యమంత్రి దంపతులు చంద్రబాబు, భువనేశ్వరి.

3 లో



## వరద బాధితులకు రూ.601 కోట్లు చెల్లించాం

- నీలిమీడియా తప్పుడు కథనాలతో దుష్ప్రచారం సరికాదు
- మంత్రులు వంగలపూడి అనిత, అనగాని, నారాయణ

6



## ఫేక్ ప్రచారంపై తాడేపల్లి ప్యాలెస్‌లో శిక్షణ

- అభివృద్ధిని ఓర్వలేకే ప్రభుత్వంపై బురదజల్లుతున్నారు
- మంత్రి సంధ్యారాణి, మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి

10

## జోగి అండతో తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు

- ఎస్సై, స్టేషన్ రైటర్ డబ్బులు దండుకుని బెదిరించారు
- ప్రజావేదిక కార్యక్రమంలో ఎ.కొండూరు వాసుల ఫిర్యాదు

5





పారదర్శకంగా
## మద్యం షాపుల కేటాయింపు

- సిండికేట్లకు సహకారాన్ని ఉపేక్షించేది లేదు
- 16వ తేదీ నాటికి కొత్త షాపులు సిద్ధం
- మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశం

8

రతన్ టాటా
## కన్నుమూత

పారిశ్రామిక దిగ్గజం మృతి పట్ల ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు సంతాపం



7

# దుర్గమ్మకు సారెచీర సమర్పించిన చంద్రబాబు





విజయవాడ (చైతన్య రథం): ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను సీఎం చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. సతీమణి నారా భువనేశ్వరి, లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్‌తో కలిసి దర్శనం చేసుకున్నారు. చంద్రబాబు తలకు స్వామివార్లు శివప్రసాద్ శర్మ పరివేష్టం చుట్టగా.. పట్టువస్త్రాలు, పసుపుకుంకుమ భాగ్యాలను తలపై పెట్టుకుని సీఎం తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీఎం సారెచీర సమర్పించారు. అంతకుముందు ఆలయంవద్ద సీఎంకు అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. చంద్రబాబు తన కుటుంబ సభ్యులతో అంతరాలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా దోనర్ సెల్ వివరాలను దేవదాయ శాఖ కమిషనర్, ఈవో సీఎంకు వివరించారు.

అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, సిరిసంపదలు, సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ దంపతులు ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబసభ్యుల రాకతో ఆలయ పరిసరాల్లో సందడి వాతావరణం కనిపించింది.











# వైద్య రంగానికి నీతి ఆయోగ్ ఊతం

- కొత్త మెడికల్ కాలేజీలకు వీజీఎఫ్‌పై సానుకూల స్పందన
- ఢిల్లీలో నీతి ఆయోగ్ సభ్యుడితో వైద్యమంత్రి చర్చలు
- పాల్‌ను రాష్ట్రానికి ఆహ్వానించిన మంత్రి సత్యకుమార్
- కాశినాయన క్షేత్ర అభివృద్ధికి అవరోధాలు తొలగిస్తా
- కేంద్ర అటవీ మంత్రి భూపేంద్ర యాదవ్ హామీ



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో రెండు,మూడు దశల్లో నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాలలకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌ను అవసరాల మేరకు అందించడానికి నీతి ఆయోగ్ సానుకూలంగా స్పందించింది. రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్‌యాదవ్ బుధవారం ఢిల్లీలో నీతి అయోగ్ సభ్యులు డాక్టర్ కె వినోద్‌పాల్‌తో చర్చించినపుడు..అయన సానుకూలంగా స్పందించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని పాల్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని జిల్లా ఆసుపత్రులను మరింత పటిష్టం చేయడానికి మంత్రి సాయం కోరగా, నీతి అయోగ్ సభ్యుడు సానుకూలమైన హామీ ఇచ్చారు.

రాష్ట్రంలో రెండు, మూడు దశల్లో 12కొత్త వైద్య విద్యా కళాశాలలు నిర్మించాల్సి ఉండగా,అందులో పాడేరు, పిడుగురాళ్ల కళాశాలల నిర్మాణం కేంద్రం సాయంతో జరుగుతోంది.కొత్త వైద్యకళాశాలలకు ఒక్కోదానికి రూ.500కోట్ల ఖర్చవుతుంది. నిర్మాణ ఖర్చుతోపాటు ఒక్కో కళాశాల నిర్వహణకు ఏడాదికి దాదాపు రూ.200కోట్ల అవసరమని అంచనా. మొత్తం 17 కొత్త వైద్యకళాశాలల ఏర్పాటును 2021లో ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన వైసీపీ ప్రభుత్వం.. వాటి నిర్మాణంలో నిర్లక్ష్యం ప్రదర్శించింది. రాష్ట్రవాటాగా ఇవ్వాల్సిన నిధులను విడుదల చేయకపోవడమే కాదు, కేంద్రంతోపాటు నాబార్డు నిధులనూ దారిమళ్లించడంతో.. కళాశాలల నిర్మాణం అగమ్యగోచరమైంది. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా కొత్త కళాశాలల నిర్మాణం చేపట్టాలని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం యోచిస్తోంది. జిల్లాస్థాయిలో కళాశాలల నిర్మాణాన్ని చేపట్టాల్సి ఉన్నందున.. కేంద్రం నుంచి వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కోసం మంత్రి సత్యకుమార్ యాదవ్ నీతిఅయోగ్‌తో చర్చించారు.

దీంతోపాటు రాష్ట్రంలోని జిల్లా ఆసుపత్రులలో క్రిటికల్ కేర్ బ్లాకుల్ని అభివృద్ధి చేయడానికి అవసరమయ్యే సాయంపైనా మంత్రి చర్చించారు. ప్రమాదాలు, ట్రామా కేర్ కేసులు ఎక్కువవుతున్నందున ఈ సేవల్ని పటిష్టపర్చాల్సి ఉందని మంత్రి వివరించారు. రాష్ట్రంలో 15 యాస్పిరేషనల్ బ్లాకుల్లో వివిధ రంగాల అభివృద్ధికి కేంద్రం సాయం అందిస్తుంది. ఇందులో భాగంగా ఆయా బ్లాకుల్లో వైద్య సేవల అభివృద్ధికి కేంద్రం సాయంపైనా మంత్రి చర్చించారు. అవిభక్త అనంతపురం జిల్లాలో స్థానిక పరిస్థితుల దృష్ట్యా మరికొన్ని అదనపు బ్లాకులను యాస్పిరేషన్ బ్లాకులుగా గుర్తించాలని మంత్రి నీతిఅయోగ్‌ను కోరారు. గంట పాటుసాగిన చర్చల సందర్భంలో..మంత్రి సత్యకుమార్ నీతిఅయోగ్ సభ్యుడు వినోద్‌పాల్‌ను రాష్ట్ర పర్యటనకు ఆహ్వానించగా, అందుకు ఆయన అంగీకరించారు.

జాతీయ జల్ జీవన్ మిషన్ అమలును అవిభక్త అనంతపురం జిల్లాలోని సాగునీటి పారుదల పథకాల అమలుతో అనుసంధానం చేసి సాగునీటి సమస్య పరిష్కారినికి దోహదం చేయాలని మంత్రి కోరగా, ఈ విషయాన్ని సంబంధిత అధికారులతో చర్చిస్తామని నీతి అయోగ్ సభ్యులు హామీ ఇచ్చారు.

రాయలసీమ ప్రాంతంలో ప్రాచుర్యం పొందిన కాశీనాయన ఆశ్రమం మరియు లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి అటవీ శాఖాపరంగా ఎదురవుతున్న సమస్యల్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ కేంద్ర అటవీ మరియు పర్యావరణ మంత్రి భూపేంద్ర యాదవ్‌తో చర్చించి సమస్యలను పరిష్కరించాల్సిందిగా కోరారు. అటవీ పరిరక్షణ అవసరాల్ని దృష్టిలో పెట్టుకుని ఈ క్షేత్ర నిర్వాహకులు అటవీభూమి అవసరాలను మొదట ఆశించిన దానికంటే భారీగా తగ్గించి దాదాపు 6 హెక్టార్ల అటవీ భూమి అవసరమవుతుందని ప్రతిపాదనల్ని పంపారని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. దీనిని స్వాగతిస్తూ స్థానిక పర్యావరణ పరిస్థితులకు ఎటువంటి ఆటంకం కలగకుండా మధ్యేమార్గంగా పరిష్కారాన్ని కనుగొనగడానికి తమ శాఖ దోహదపడుతుందని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు.

తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మవరం అసెంబ్లీ సెగ్మెంట్‌లో మైనారిటీ ముస్లింల అభివృద్ధికి సాయం అందించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ కేంద్ర మైనారిటీల సంక్షేమ మంత్రి జార్జ్ కురియన్‌ను బుధవారం కోరారు.

ముస్లిం మైనారిటీల ప్రయోజనం కోసం సద్భావనా భవన్‌లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం, పశు పాలన, మత్స్యకారులకు కేంద్రం సాయం అందిస్తుంది. ఆయా విషయాలకు సంబంధించి ధర్మవరంతోపాటు ఇతర సమీప ప్రాంతాల మైనారిటీల ప్రయోజనం కోసం తగు కేంద్ర సాయాన్ని అందించాలని మంత్రి కేంద్రాన్ని కోరారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదలను పరిశీలించి తగు సాయాన్ని అందించాలని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయి పరిశీలకు రాష్ట్రానికి రావాల్సిందిగా మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరగా, కేంద్రమంత్రి అంగీకరించారు.

## గోడౌన్‌లో భారీఎత్తున రేషన్‌బియ్యం నిల్వలు



- నల్లజర్ల మండలం అనంతపల్లి రైస్‌మిల్లులో లభ్యం
- నాదెండ్ల మనోహర్ తనిఖీతో బయటపడ్డ మాఫియా
- విదేశాలకు తరలించేందుకు నిల్వ చేసినట్టు గుర్తింపు
- అక్రమార్కులను వదిలిపెట్టేది లేదని మంత్రి హెచ్చరిక

తూర్పుగోదావరి(చైతన్యరథం): కొవ్వూరు మండలం కాపవరం గ్రామంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ అనంతరం విజయవాడ వెళుతూ మార్గమధ్యంలో నల్లజర్ల మండలం అనంతపల్లి గ్రామం లో శ్రీ వెంకటసత్యనారాయణ గణేష్ రైస్‌మిల్ అండ్ ఫ్లోర్ మిల్‌ను తనిఖీ చేశారు. మూసి ఉన్న గోడౌన్‌లో భారీఎత్తున రేషన్ బియ్యం నిల్వ ఉన్నట్టు గుర్తించారు. బియ్యం సంచులపై విదేశీ కంపెనీల పేర్లు ఉండటాన్ని గుర్తించారు. టార్చిలైట్ వెలుగులో స్టాక్‌ను పరిశీలించా రు. కాకినాడ పోర్టు కేంద్రంగా 50 వేల మెట్రిక్ టన్నుల బియ్యం విదేశాలకు పంపేందుకు వాటిని అక్కడ నిల్వ చేసినట్టు తెలుస్తుంది. బియ్యం నిల్వలను సీజ్ చేసి నిందితులపై క్రిమి నల్ కేసులు నమోదు చేశారు. అక్రమ రవాణా కోసం విదేశాలకు సరఫరా చేసేందుకు వీటి ని ఇక్కడ నిల్వ చేసినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. వాటిని ప్రస్తుతం అధికారులు పంచనామా చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాకినాడ కేంద్రంగా ఆఫ్రికా దేశాలకు బియ్యం అక్రమంగా తరలుతోంది. గత ప్రభుత్వ హయాంలో పెద్దఎత్తున బియ్యం తరలించి ఆ పార్టీ నేతలు వేల కోట్లు దిగమింగారు. ఈ నెట్‌వర్క్‌ను ఛేదించడానికి కూటమి ప్రభుత్వం కట్టుది ట్టమైన చర్యలు చేపట్టింది. అనంతరం రాత్రి 9.30 గంటల ప్రాంతంలో దేవరపల్లిలో శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లును కూడా తనిఖీ చేశారు. నిల్వ ఉన్న బియ్యం బస్తాలను గుర్తించారు. మిల్లు యజమానులు రెండు సంవత్సరాల క్రితం బియ్యం సీజ్ చేసినట్లు తెలిపారు. అయితే ఎటువంటి సీజ్ చేసిన బియ్యం ఇక్కడ ఉంచడం జరగలేదని పౌరసరఫరాల అధికారి మంత్రితో చెప్పారు. దానిపై ప్రస్తుతం విచారణ జరుగుతోంది. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని ఉపేక్షించే ప్రసక్తి లేదన్నారు. బియ్యం అక్రమ రవా ణాను అరికట్టేందుకు మంచి ఆలోచనతో ఈ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఇంకా రెండు మూడు మిల్లులపై ఆరోపణలు ఉన్నాయని, వాటిలో కూడా తనిఖీలు నిర్వహించి బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. బియ్యం అక్రమ రవాణా చేసి లబ్ధిపొందేం దుకు ఎవరు ప్రయత్నించినా ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదని తెలిపారు.



### అత్యంత పారదర్శకంగా

## మద్యం షాపుల కేటాయింపు

- ఎటువంటి అవకతవకలకు తావివ్వొద్దు
- రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా చూడాలి
- సిండికేట్లకు సహకరిస్తే ఉపేక్షించేది లేదు
- దరఖాస్తుల కోసం వచ్చే వారికి సహకరించాలి
- 16వ తేదీ నాటికి కొత్త షాపులు అమల్లోకి రావాలి
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశం
- మద్యం పాలసీపై శాఖ అధికారులతో సమీక్ష



అమరావతి(చైతన్యరథం): మద్యం పాలసీని అత్యంత పారదర్శకంగా అమలు చేయాలని,ఎక్కడా అవకతవకలకు తావివ్వకుండా చూడాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు. బుధవారం ఆయన ఎక్సైజ్ శాఖ అధికారులతో జూమ్‌లో సమీక్షించారు. దరఖాస్తుల ప్రక్రియ గురించి చర్చించారు. మద్యం సిండికేట్లు తయారయ్యాయంటూ వచ్చిన కథనాలపై అధికారుల నుంచి వివరణ కోరారు. దరఖాస్తులు దాఖలు చేసేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని,బెదిరిస్తున్నారనే వార్తలను ఖండించారు. ఎక్సైజ్ అధికారులు ఎవరైనా సిండికేట్లకు సహకరిస్తే ఉపేక్షించొద్దని ఉన్నతాధికారులను ఆదేశించారు. దరఖాస్తుల దాఖలు నుంచి షాపుల కేటాయింపు వరకు పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. లక్ష దరఖాస్తులు లక్ష్యంగా నిర్దేశించుకోగా 56 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయని, మరో రెండురోజుల్లో లక్ష్యాన్ని సాధించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. చివరి రెండురోజులు ఎక్కువ దరఖాస్తులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో సర్వర్ సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. కొన్ని జిల్లాల్లో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని మించి దరఖాస్తులు రావడం పట్ల సిబ్బందిని అభినందించారు. అదేస్ఫూర్తితో ప్రతిఒక్క జిల్లాలో దరఖాస్తుల దాఖలుపై అవగాహన కల్పించాలని సూచించారు.

# స్వర్ణరథంపై శ్రీవారు



తిరుమల (చైతన్య రథం): శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 6వ రోజైన బుధవారం సాయంత్రం శ్రీవారు బంగారు తేరులో పయనిస్తూ భక్తుల్ని తన కృపాకటాక్షాలతో అనుగ్రహించారు. దాసభక్తుల నృత్యాలతోను, భజనబృందాల కోలాహలం, మంగళ వాయిద్యాల నడుమ తిరు మాడవీధులలో కదురమణీయంగా స్వర్ణరథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి స్వర్ణ రథాన్ని లాగారు. స్వర్ణరథోత్సవాన్ని దర్శించడంవల్ల లక్ష్మీదేవి కరుణతో సంపదలు, భోగభాగ్యాలూ, భూదేవి కరుణతో, సమస్తధాన్యాలూ, శ్రీవారి కరుణతో సర్వశుభాలూ, సుఖాలూ చేకూరుతాయని భక్తుల విశ్వాసం. ఈ స్వర్ణ రథోత్సవంలో టీటీడీ ఈవో శ్యామలరావు దంపతులు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, శ్రీధర్, సీఈ సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### హనుమంత వాహనంపై..

బుధవారం ఉదయం స్వామివారు రాముని అవతారంలో హనుమంత వాహనంపై మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయమిచ్చారు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. గురుశిష్యులైన శ్రీరామ హనుమంతులు తత్త్వవివేచన తెలిసిన మహనీయులు కాబట్టి ఈ ఇరువురిని చూసిన వారికి వేదాలతత్త్వం ఒనగూరుతుందని నమ్మకం. పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు వాహన సేవను తిలకించారు. భక్తి పారవశ్యంతో స్వామిని దర్శించుకొని పులకించారు.

# బ్రాహ్మణ సంక్షేమానికి పెద్దపీట

**రాష్ట్ర చేనేత, జౌళి మంత్రి సవిత బ్రాహ్మణ కార్పొరేషన్‌ను పరిశీలించిన మంత్రి**



అమరావతి (చైతన్య రథం): బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని, వారిని ఆర్థికంగా ఆదుకోడానికి చర్యలు చేపట్టిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. బుధవారం విజయవాడ గొల్లపూడిలోవున్న బ్రాహ్మణ కార్పొరేషన్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె బ్రాహ్మణ కార్పొరేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏయే పథకాలు అమలు చేస్తున్నారు... వాటివల్ల ఎంతమందికి లబ్ధి కలుగుతుందని మంత్రి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేషన్ పరిధిలోవున్న భుములు, ఆస్తులు పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ బ్రాహ్మణుల సంక్షేమానికి మొదటినుంచీ సీఎం చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారన్నారు. బ్రాహ్మణుల్లో పేదరిక నిర్మూలనకు 2014లోనే సీఎం చంద్రబాబు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారన్నారు. ఆ కార్పొరేషన్ కింద ఎన్నో పథకాలను అమలు చేస్తూ, బ్రాహ్మణులకు ఆర్థిక భరోసా కల్పనకు కృషి చేశారన్నారు. 2014-19లో భారతి, భారతీ విదేశీ విద్య, గాయత్రి, వేదవ్యాస, వశిష్ఠ, ద్రోణాచార్య, చాణక్య, కల్యాణమస్తు, కశ్యప, గరుడవంటి పది పథకాలను సీఎం చంద్రబాబు అమలు చేశారన్నారు. దేవాలయాల్లో ధూప దీప నైవేద్యాల పథకాన్ని మొదట అమలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. జగన్ వచ్చిన తరవాత చంద్రబాబు అమలు చేసిన పథకాన్నింటినీ నిలిపేశారన్నారు. అన్ని వర్గాల మాదిరిగానే నవరత్నాల పేరిట బ్రాహ్మణులనూ నట్టేట ముంచాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి రావడంతో బ్రాహ్మణులకు మంచిరోజులు వచ్చాయన్నారు. బ్రాహ్మణుల అవస్థలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి 2014-19 నాటి పథకాలు పునరుద్ధరించేలా కృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. పాత పథకాలతోపాటు కొత్త పథకాలూ అమలుచేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు మంత్రి వెల్లడించారు. స్వయం ఉపాధి కోసం కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. బ్రాహ్మణులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు.

### అర్చకుల వేతన పెంపు హామీ నెరవేర్చుకున్న చంద్రబాబు

బ్రాహ్మణులకు ఎన్నిల్లో ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబు అమలు చేశారని మంత్రి సవిత గుర్తుచేశారు. ఆదాయం లేని అలయాలకు ధూప దీప నైవేద్యం పథకాన్ని 2014-19లో సీఎం చంద్రబాబు అమలు చేశారని గుర్తుచేశారు. అప్పట్లో అర్చకులకు రూ.3 వేల గౌరవ వేతనంతోపాటు ధూప దీపాల కోసం మరో రూ.2 వేలు ఇచ్చేవారన్నారు. మరోసారి అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు అర్చకుల గౌరవ వేతనం రూ.7వేలకు, ధూప దీపాల కోసం రూ.3 వేలు పెంచుతూ ఇటీవల జీవో జారీ చేశారన్నారు. దీనికోసం ఏదాదికి ప్రభుత్వంపై రూ.32.40 కోట్ల భారం పడుతుందని మంత్రి సవిత వెల్లడించారు.

### భూములను, అస్తులను పరిరక్షించండి

రాష్ట్రంలో బ్రాహ్మణ కార్పొరేషన్ పేరుతో భూములను, ఆస్తులను పరిరక్షించాలని అధికారులను మంత్రి సవిత ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చే నిధులే కాకుండా సొంతంగా ఆదాయ వనరులు సమకూర్చుకునే మార్గాలను అన్వేషించాలన్నారు. ఇందకుగానూ జిల్లా కేంద్రాలు, నగర ప్రాంతాల్లోవున్న బ్రాహ్మణ కార్పొరేషన్ భూముల్లో కమర్షియల్ భవనాలు నిర్మించి, అద్దెలకు ఇస్తూ ఆదాయం ఆర్జించవచ్చన్నారు. వివాదాల్లో భూముల సమస్యలు పరిష్కరించి, స్వాధీనం చేసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ ఎండీ ఎం మహేశ్వరరెడ్డి, జీఎం నాగసాయి, అసిస్టెంట్ కమిషనర్ సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల మోముపై చిర్నవ్వు

- మైసూరవారిపల్లి స్కూలుకు ఆటస్థలం
- మాట నిలబెట్టుకున్న డిప్యూటీ సీఎం పవన్
- రూ.60 లక్షల ట్రస్ట్ నిధులతో కొనుగోలు
- పంచాయతీ పేరిటే స్థలం రిజిస్ట్రేషన్

అమరావతి (చైతన్య రథం): 'బలమైన శరీరం ఉంటేనే.. బుద్ధి బలంగా ఉంటుంది. అప్పుడే.. మెరికల్లాంటి భావితరాలు తయారవుతాయి. ఏ దేశానికైనా అదే నిజమైన సంపద. అయితే మెరికల్లాంటి భావితరాలను తయారు చేయడానికి అవసరమైన ఆట స్థలాలు పాఠశాలలకు అందుబాటులో లేవు. మైసూరవారిపల్లి గ్రామసభకు వెళ్లిన సందర్భంలో అక్కడి స్కూలు పిల్లల తల్లిదండ్రులు ఆ విషయాన్నే నా దృష్టికి తెచ్చారు. దసరాలోపు ఆటస్థలం ఏర్పాటు చేస్తామని మాటిచ్చాను. ఇచ్చిన మాటమేరకు సొంత ట్రస్ట్ నుంచి రూ.60 లక్షలు వెచ్చించి ప్రభుత్వ స్కూలుకు ఆటస్థలం కొనిచ్చాను' అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు. మైసూరవారిపల్లిలో మొదలుపెట్టిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా తీసుకువెళ్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆట స్థలాలులేని పాఠశాలల గుర్తింపు ప్రక్రియ ప్రారంభించి ప్రతి పాఠశాలలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసే ప్రక్రియకు సీఎం చంద్రబాబు నాయకత్వంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. బుధవారం రాత్రి మంగళగిరిలోని డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రైల్వే కోదూరు నియోజకవర్గం మైసూరవారిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన భూమిని అన్నమయ్య జిల్లా కలెక్టర్, రాజంపేట సబ్‌కలెక్టర్ సమక్షంలో గ్రామ పంచాయతీకి అందజేశారు. పవన్ కళ్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్ ట్రస్ట్ నుంచి రూ.60 లక్షలు వెచ్చించి పాఠశాలకు సమీపంలో ఎకరం స్థలాన్ని కొనుగోలు చేశారు. ఈ స్థలాన్ని మైసూరవారిపల్లి గ్రామ పంచాయతీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు గ్రామసభలు నిర్వహించిన సందర్భంగా మైసూరవారిపల్లి గ్రామసభలో స్వయంగా పాల్గొన్నాను. సభలో ప్రభుత్వ పాఠశాలకు ఆటస్థలం లేదంటూ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నా దృష్టికి తెచ్చారు. మైసూరవారిపల్లికి సెంటు ప్రభుత్వ భూమి కూడా లేదు. ఆటస్థలం ఇచ్చేందుకు ఊళ్లోవాళ్లూ ముందుకు రాలేదు. రాజకీయాల్లోకి రాకముందే ఏర్పాటు చేసిన ట్రస్ట్ నుంచి రూ.20 లక్షలు కేటాయిస్తూ.. మిగిలిన మొత్తం దాతల సహకారం తీసుకోమన్నాం.



రెండు రోజుల క్రితం కార్యాలయం అధికారులు కలిసి ఆటస్థలం విషయంలో ముందుకు వెళ్లలేకపోతున్న విషయాన్ని చెప్పారు. దసరాలోపు అని మాటిచ్చాను కనుక.. రూ.60 లక్షలు సొంత ట్రస్టు నుంచే ఇస్తూ.. పగడాల పద్మావతినుంచి భూమిని కొనుగోలు చేశాము. ఆమె కూడా పెద్దమనసుతో పిల్లల కోసం భూమి విక్రయించేందుకు ముందుకు రావడంతో పాఠశాలకు ఆటస్థలం సమకూర్చగలిగాము' అని పవన్ వివరించారు.

### స్థల విక్రేతలకు సత్కారం.. విద్యార్థులకు క్రీడా పరికరాలు

భూమి విక్రయించిన పద్మావతిని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సత్కరించారు. పాఠశాల విద్యార్థులకు క్రికెట్ కిట్లు, వాలీబాల్, ఫుట్‌బాల్, చెస్ బోర్డు తదితర క్రీడా పరికరాలు రెండుసెట్లు బహూకరించారు. విద్యార్థులు, స్థల విక్రేతలతోపాటు ఆటస్థలం ఏర్పాటుకు సహకరించిన పార్టీ నాయకులు, అధికారులను అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, మైసూరవారిపల్లి సర్పంచ్ కారుమంచి సంయుక్త తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ ప్రచారంపై తాడేపల్లి ప్యాలెస్‌లో శిక్షణ

- అభివృద్ధిని ఓర్వలేకే ప్రభుత్వంపై బురదజల్లుతున్నారు
- వరద బాధితులకు ఒక్కరికైనా సాయమందించారా?
- రూ.కోటి ఇస్తామని చెప్పారు... ఎక్కడ సైకో జగన్‌రెడ్డి?
- వరదల్లో షో చేసి వెళ్లి మళ్లీ నీతులు చెబుతున్నారా?
- మంచి చేస్తుంటే తట్టుకోలేక దుష్ప్రచారం చేయిస్తారా?
- చంద్రబాబు పనితీరును ప్రజలంతా మెచ్చుకున్నారు
- గ్రీవెన్స్‌లో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు
- మంత్రి సంధ్యారాణి, మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి




మంగళగిరి(చైతన్యరథం): ఫేక్ ప్రచారానికి తాడేపల్లి ప్యాలెస్‌లో వైసీపీ నాయకులకు ట్రైనింగ్ ఇస్తున్నారని గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి విమర్శించారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాదారు. అభివృద్ధిని, సమస్యల పరి ష్కారంలో ఎంత ముందుకు వెళు తున్నామో చూసి ఓర్వలేక పనికిరాని విమర్శలు చేస్తు న్నారని మండిపడ్డారు. విజయవాడ వరదల్లో 12 రోజులు వరదలో ఉంది.. మొత్తం 149 సచివాలయాల్లో దాదాపు 34 వార్డుల్లో ఉన్న ప్రజలు నరకం అనుభవించారు. మొత్తం గ్రౌండ్ ఫ్లోర్ అంతా కూడా మునిగిపోయింది. అసలు ఎక్కడికి వెళ్లాలో.. ఏంటో అర్థం కాని పరిస్థితి చూసి సీఎం చంద్రబాబు చలించిపోయారు. వెంటనే జిల్లా కలెక్టరేట్‌కు చేరుకుని బస్సులోనే ఉంటూ రేయింబవళ్లు మేల్కొని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పచ్చ కామెర్ల వాడికి లోకమంతా పచ్చగా కనిపించిన చందంగా వైసీపీ నేతలు బురదజల్లుతూ మాట్లాడ టం సిగ్గు అనిపించట్లేదా? అని ధ్వజమెత్తారు. వరదలో తమ వారిని కోల్పోయి మృతదేహా లను పట్టుకుని ఏమి చేయాలో కూడా తెలియని పరిస్థితుల్లో ఏడుస్తుంటే పొక్లెయినర్‌లో స్వయంగా వెళ్లి మృతదేహాన్ని తీసుకువచ్చి మరోచోటుకు చేర్చే ప్రయత్నం చేశాం. ఒకాయన వచ్చి నా కుమార్తెను మాత్రమే ఇంటినుంచి తీసుకువచ్చా.. నా భార్య ఇంట్లోనే ఉండి పోయిందంటూ ఏడుస్తుంటే చలించి సీఎం చంద్రబాబు, కొంతమంది వెళ్లి ఆమెను జాగ్రత్త గా తీసుకువచ్చారు. ఇలా ఒకటి, రెండు కాదు చెప్పుకుంటే చాలానే ఉన్నాయి. ఇటువంటి ఘటనలు చెప్పాలంటే నిజంగా మాకే కన్నీరు వస్తాయన్నారు.

### ఒక్కరికైనా సాయమందించావా?

వరదల్లో ప్రజలు కష్టాల్లో ఉంటే నాలుగు, ఐదు రోజుల తరువాత గాల్లో వచ్చి ఒక పది నిమిషాలు అ నీటిలో నడిచి వెళ్లిపోయిన సైకో జగన్‌రెడ్డి కూడా నీతు లు చెప్పే స్థితిలో ఉన్నాడంటే.. గ్రామాల్లో ఒక సామెత ఉంది..పనికిమాలిన వాడు పరమాన్నం వండితే తెల్లారే దాకా చల్లారలేదంట అన్న చందంగా ఉంది ఆయన తీరు. సీఎంగా ఉన్న సమయంలో వరదలు వచ్చిన ఏ ఒక్క చోటుకు అయిన వెళ్లి పరామర్శించారా? ఏ సమ యంలో ముఖ్యమంత్రి అయ్యాడో కరోనా పట్టుకుని మూడేళ్లు అతలాకుతలం అయ్యాం. ఒక్కరిని అయినా వచ్చి పరామర్శించిన దాఖలాలు ఉన్నాయా? ఒక్కరికి అయిన ఆర్థిక సాయం అందించారా? మరణించినవారి కుటుంబాల్లో ఒక్కరిని అయిన పలకరించాడా? ఈయ న వరదల గురించి,బురదల గురించి,సాయం గురించి మాట్లాడటం సిగ్గు అనిపించట్లేదా? అని ప్రశ్నించారు. కోటి రూపాయలు ఇస్తామని ప్రకటించారు.. ఎక్కడ ఇచ్చారు? అని ప్రశ్నించారు.

### చంద్రబాబును విమర్శించే అర్హత లేదు

ప్రజలు ఎంత నష్టపోయారో తెలుసా మీకు? మేము ఎంత ఇచ్చామో తెలుసా? మీరంతా పూర్తిగా తినేసి పెద్ద కన్నం పెట్టేసి వెళ్లిపోయారు. లోటులో ఉన్న ఖజానాలోని డబ్బులు తీయలేక ఎంతమంది ఎన్ని కోట్ల రూపాయలు ఇస్తే ఇవన్నీ సర్దుకుంటూ ఎన్ని వాటర్ బాటిళ్లు ఇచ్చామో మీకు తెలుసా? ఎన్ని పాల ప్యాకెట్లు ఇచ్చామో మీకు తెలుసా? ఎన్ని లక్షల ఆహార పొట్లాలు ఇచ్చామో తెలుసా? బాధితులను ఓదార్చేందుకు బురద నీటిలో వెళ్లి వారికి ధైర్యం చెప్పిన సీఎం చంద్రబాబు గురించి అర్హత మీకు లేదు. ఈరోజు ఎన్ని కోట్లు వచ్చా యో లెక్కలు చెప్పాలని అడుగుతున్న మీకు అసలు బుద్ధి ఉందా? మీ లాగా అస్తులు తాకట్టు పెట్టలేదు.. అందరి డబ్బులు తీసుకోలేదు.. మీలాగా కక్ష సాధింపు చర్యలు చేపట్టలేదు. రూ.7600 కోట్ల నష్టం జరిగితే మేము నేరుగా 4లక్షల మందికి రూ.602 కోట్లు ప్రజల ఖాతాల్లో వేశాం. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న వారికి రూ.25 వేలు, మొదటి అంతస్తులో ఉన్న వారికి రూ.10 వేలు, కనీవినీ ఎరుగని రీతిలో హెక్టార్‌కు రూ.25వేలు పంట నష్టపరిహారం ఇచ్చాం. కార్లు, ద్విచక్ర వాహనాలు దెబ్బ తింటే బాగు చేయించాం. ఇంట్లో పరికరాలు దెబ్బ తింటే బాగు చేయగలిగితే అంతవరకు బాగు చేయిం చాం.ఇవన్నీ ముందు ఉండి చంద్రబాబు నడిపించారు.

### సాయమనే పదానికి అర్థం తెలుసా?

సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అని ఎన్టీఆర్ ఎందుకు అన్నారో వినాయక చవితిని కూడా వరదల తర్వాత ఆ దేవుళ్ల మధ్యనే జరుపుకున్నాం. మానవ సేవే మాధవ సేవగా భావించి ఇళ్లకు కూడా వెళ్లకుండా ఆ రోజు వార్డుల్లోనే ఉన్నాం. మీకు అసలు సాయం చేయడం తెలియదు.. సాయం అనే పదానికి సైకో జగన్‌రెడ్డికి అర్థం తెలియదు. ఎలా ప్రవర్తించాలో కూడా తెలియదు. మీకు లెక్కలు చెప్పాల్సిన అవసరం లేదు? ప్రజలకు మేము చెప్పాల్సిన బాధ్యతతో చెప్పాం. సీఎం చంద్రబాబును ప్రజలు నమ్మారు.. అందుకే మిమ్మల్ని ఓడించారు. డ్యాన్సులు చేసే మాజీ మంత్రు లు కొంతమందికి మతులు కూడా భ్రమించాయి. వారు 75 ఏళ్ల మనిషి అని వ్యంగ్యంగా మాట్లాడుతున్నారు.. మీకు బుద్ధి ఉందా? 75 ఏళ్ల వయసులో కూడా 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తున్న చంద్రబాబు గొప్పా? కరోనా కాలంలో ఒక్కసారి కూడా బయటకు అడుగు పెట్టలేని సైకో జగన్‌రెడ్డి గొప్పో చెప్పాలి. ఢిల్లీ పర్యటనలో ఒకేరోజు ఐదుగురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రంలో ఉన్న సమస్యలు వివరించిన సీఎం చంద్రబాబు గొప్పా? ప్రతిసారి జైలుకు వెళ్లకుండా బెయిల్ కోసం ఒంటరిగా కాళ్లు పట్టుకునేందుకు వెళ్లిన సైకో జగన్ గొప్పా? అనేది వారే చెప్పాలి.

### మంచి జరుగుతుంటే ఓర్వలేకపోతున్నారు

నా నియోజకవర్గంలో గిరిజన యూనివర్సిటీని తీసు కువచ్చిన ఘనత సీఎం చంద్రబాబు అని గర్వంగా చెప్పుకుంటా.. విశాఖ రైల్వేజోన్‌కు కావాల్సిన ఏర్పాట్లు జరిగిపోయాయి. మీరు కనీసం ఆలోచన అయిన చేశారా? అని మంత్రి సంధ్యారాణి ప్రశ్నించారు. ఈ రోజు గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ విశాఖలో రూ.లక్ష కోట్లతో శంకుస్థాపన జరగబోతుంది. భోగాపురం ఎయిర్‌పోర్టు కు బీచ్ మీదుగా రోడ్డు వేసుకునేందుకు నిధులు మంజూరు చేశారు.ఇలా రాష్ట్రంమొత్తం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. మీరు చేయలేదు.. చేసే వారిని చూసి మాత్రం ఏడుస్తున్నారు. రెండు శాఖలకు మంత్రిగా ఉన్నాను. ఈ నాలుగు నెలల్లోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన నిధులు రూ.20 కోట్లతో 139 అంగన్‌వా డీ కొత్త సెంటర్లను ఏర్పాటు చేశాం. దాదాపు 7000 ఉన్న మినీ అంగన్ వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలను మార్చేందుకు సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. అలాగే గిరిజనశాఖ ద్వారా 95,000గిరిజన యువతకు ఉద్యోగాలు ఇచ్చాం. గిరిజన పల్లెలో రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడకూడదని "చంద్రన్నబాట" సీసీ రోడ్లు మంజూరు చేస్తున్నాం. గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కోసం దాదాపు రూ.30కోట్లు సీఎం చంద్ర బాబు మంజూరు చేశారు. రూ.75 లక్షలతో రోప్ వే బ్రిడ్జిలను మంజూరు చేశాం.తాగునీటికి కూడా నిధులు మంజూరు చేశారు. వైసీపీ హయాంలో గిరిజన ప్రాం తాలకు చేసింది ఏమీలేదు. చంద్రబాబు పాలనలో ప్రతిఒక్కరూ సంతోషంగా ఉన్నారు.

### ప్రజలకు న్యాయం చేయాలన్నదే చంద్రబాబు సంకల్పం

అనుభవం ఉన్న నాయకుడు సీఎం చంద్రబాబు. స్వయంగా ప్రజల సమస్యలను తెలుసుకునేందుకే గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేశారు. ప్రజలకు న్యాయంచేయా లనే ధ్యేయంతో పనిచేస్తున్నారు. ఆకలి తెలిసిన వ్యక్తిగా వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన అన్న క్యాంటీన్లను మళ్లీ తెరిపించి మూడు పూటలా పేదల కడుపు నింపుతున్నా రని మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి ప్రశంసించారు. తిరుమలలో సైతం కొత్తగా మరో వంటశాలను ప్రారం భించారు. 50 నుంచి 100 మందికి భోజనాలు కావా లని ఎవరైనా ఫోన్ చేసి చెప్తే అన్ని రకాల భోజనాలు కూడా సిద్ధం చేసి వారి వద్దకే వెళ్లి అందజేస్తారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రతి ఒక్కరి సమస్య ను తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రతిరోజూ కష్టపడు తున్నారు. తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సమస్యలతో ఉన్న వారు అర్జీ తీసుకుని వస్తే పరిష్కారం దొరుకుతుందనే నమ్మకం ప్రజల్లో ఉంది. అధికారుల తో చర్చించి కొన్నిసమస్యలు పరిష్కరిస్తున్నాం. దీర్ఘకాల సమస్యలు అయితే సీఎం దృష్టికి తీసుకువెళ్లి ఈరోజు కాకపోయినా నాలుగు,ఐదు రోజుల తరువాత అయినా పరిష్కారం అయ్యే దిశగా అడుగులు వేస్తున్నాం. సీఎం చంద్రబాబు స్ఫూర్తితోనే రోజూ గ్రీవెన్స్ నిర్వహిస్తున్నాం. సమస్యలు పరిష్కారం అవుతుండటంతో రోజురోజుకూ జనాలు తగ్గుతూ వస్తున్నారు. ప్రజల కళ్లలో ఆనందం కనిపిస్తుంది. గత ప్రభుత్వం హయాంలో పూర్తిగా స్వాతంత్ర్యం కోల్పోయిన ప్రజలు.. ఈ ప్రభుత్వంలో స్వాతంత్ర్యం వచ్చి సమస్యలు చెప్పుకుంటున్నారు. గత ప్రభుత్వంలో సమస్య అని చెబితే అరెస్టు చేసి జైలుకు పంపేవారు. మాస్కు ఇవ్వలేదని ఒక డాక్టర్‌ను అరెస్టు చేసి మానసికంగా హింసించి చంపిన చరిత్ర జగన్‌రెడ్డిదని విమర్శించారు.

## దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి సవిత





విజయవాడ(చైతన్యరథం): దసరా నవరాత్రుల్లో ముఖ్యమైన మూలా నక్షత్రం సందర్భంగా విజయవాడ కనకదుర్గమ్మను బుధవారం రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి మంత్రి ఎస్.సవిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదాశీర్వచన మండపంలో ఆమెకు వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం మంత్రి భక్తులతో ముచ్చటించారు. సదుపాయాలు బాగున్నా యని, తాగునీరు, మజ్జిగ అందచేస్తున్నారని భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. గత సంవ త్సరం కంటే ఏర్పాట్లు బాగున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను చల్లగా చూడాలని దుర్గమ్మను కోరుకు న్నట్లు తెలిపారు. ఆమె వెంట పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## మహిళా భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యం...

# అత్యాచార నేరస్థులకు అండ జగన్ జమానా



తన ఐదేళ్ల అరాచక పాలనలో మహిళలపై 2 లక్షలకు పైగా నేరాలు నమోదైతే ఒక్క నిందితుడ్నీ శిక్షించని జగన్‌రెడ్డి తన విషపత్రికతో కూటమి ప్రభుత్వంపై విషప్రచారం చేయడమే అజెండాగా పెట్టుకున్నాడు. తల్లికి, చెల్లికి న్యాయం చేయని సైకో, పిన్నమ్మ తాళి తెంచి న నేరస్థులకు అండగా ఉన్న సైకో, దళిత యువకుడు డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసి ఆయన భార్య తాళి తెంచిన నేరస్థుడిని కాపాడిన సైకో జగన్‌రెడ్డి పాలనలో మహిళలకు న్యాయం జరుగుతుందని ఆశించడం పొరపాటే. ప్రజలు ఛీకొట్టి అధికారం నుంచి దిం చేసినా కుక్క తోక వంకరలా తీరు మార్చుకోకుండా బెంగళూరు ప్యాలెస్‌లో ఫుల్‌టైమ్ గడు పుతూ పార్ట్ టైమ్ రాజకీయాలు చేస్తున్న జగన్‌రెడ్డి అండ్ కో నేడు మహిళల భద్రత ఏమైం దంటూ ప్రేమ ఒలకబోయటం వారి కపట నాటకాలకు నిదర్శనం.

కూటమి ప్రభుత్వం మహిళా రక్షణకు ఎంత ప్రాధాన్యం ఇస్తుందో గడిచిన ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో మహిళలపై నేరాలు, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక జరిగిన నేరాల తీరును చూస్తే అర్థమవుతుంది. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో జరిగిన నేరాలతో పోలిస్తే 2024లో కూటమి వచ్చాక మహిళలపై నేరాలు గణనీయంగా 24.8 శాతం తగ్గాయని రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. మహిళలపై నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసు కోవడం, నిందితులను అరెస్టు చేయటం వంటి చర్యలతో అత్యాచారాలు, కిడ్నాప్‌లు, వరక ట్న సంబంధిత నేరాలు, వేధింపులు గణనీయంగా తగ్గాయి. ఇందుకు కొన్ని ఘటనలు నిదర్శనం. అనకాపల్లి జిల్లాలో బాలిక హత్య ఘటనలో నిందితుడిని పట్టుకోవడానికి 20 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అప్రమత్తం చేసింది. నిందితుడు శిక్షిస్తారనే భయంతో తనంతట తాను ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి. చీరాలలో యువతిపై హత్యాచారం ఘట నలో చంద్రబాబు డీజీపీతో స్వయంగా మాట్లాడటమే కాకుండా హోంమంత్రిని అక్కడకు పంపించారు. 48 గంటల్లో కేసును ఛేదించి నిందితులను అరెస్టు చేయించారు. ఇవేకాక 42 ఇతర కేసుల్లో సైతం నిందితులను పట్టుకున్నారు. పుంగనూరులో మృతిచెందిన అస్పి యాను వెతకడం కోసం 12 పోలీసు బృందాలు, రెండు డాగ్‌స్క్వాడ్ బృందాలతో నాలుగు రోజుల పాటు గాలింపు చర్యలు చేపట్టాయి. ముగ్గురు నిందితులనూ అరెస్టు చేయడం జరి గింది. హోంమంత్రితో కూడిన ముగ్గురు మంత్రుల బృందం బాధిత కుటుంబాన్ని పరామ ర్శించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు పాప తండ్రితో ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పారు. కానీ వైసీపీ నేతలు రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదన్నట్టు అబద్ధపు ప్రచారానికి పూనుకోవడం సిగ్గుమాలిన పని కాకపోతే ఇంకేమవుతుంది. కీచకులను పెంచిపోషిస్తూ మహిళా రక్షణ గురించి మాట్లాడే హక్కు జగన్‌రెడ్డి, వైసీపీ నేతలకు ఎక్కడిది? మీరు పెంచి పోషించిన గంజాయి, డ్రగ్స్, నాసిరకం మద్యం వల్ల మృగాళ్లుగా మారి మహిళలు, చిన్నారులపై అఘా యిత్యాలకు పాల్పడుతుంటే ఆ పాపం మీది కాదా? అబద్ధపు ఆరోపణలు చేస్తున్న వైసీపీ నేతలను ఆధారాలు చూపండి...చర్యలు తీసుకుంటామని పోలీసులు కోరితే దానికి మీ పెయిడ్ వర్కర్ శ్యామల చేత ప్రెస్‌మీట్ పెట్టించి అబద్ధాలు చెప్పిస్తారా? జగన్‌రెడ్డి హయాం లో నేరస్థులను పట్టుకోవడానికి బదులుగా ప్రశ్నించిన వారిని అక్రమ అరెస్టులు చేయడానికే పోలీసులను ఉపయోగించినప్పుడు మీ నోర్లు ఏమయ్యాయి?

### అత్యాచారాలకు కేరాఫ్ అడ్రస్ జగన్‌రెడ్డి పాలన

గత ఐదేళ్లు జగన్‌రెడ్డి వైఫల్యం కారణంగా ఏపీ అత్యాచారాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. పైకి అక్కచెల్లెమ్మలంటూ కపట ప్రేమ ఒలకబోస్తూ నిందితులను అండగా ఉం టూ మహిళా భద్రతను మాత్రం గాలికొదిలేశాడు. తాడేపల్లి ఇంటి సమీపంలో ఎస్సీ యువ తిపై గ్యాంగ్ రేప్ జరిగితే నిందితుడు వెంకటరెడ్డిని ఐదేళ్ల పాటు అరెస్టు చేయకుండా చోద్యం చూసినప్పుడు మహిళల రక్షణ ఏమైంది? మహిళా భద్రత గురించి మాట్లాడే నైతిక అర్హత మీకుందా? రమ్య అనే ఎస్సీ యువతిని నడిరోడ్డుపై యువకుడు నరికి చంపినప్పుడు నోరు మెదపలేదేం? విశాఖలో ఎస్సీ బాలికపై 10 మంది మృగాళ్లు అత్యాచారం, నెల్లూరు జిల్లాలో విదేశీ యువతిపై మృగాళ్ల దాడి వంటి ఘటనలు మీ పాలనలో మహిళా భద్రత విషయంలో మీరు చూపిన చిత్తశుద్ధి ఏపాటిదో రాష్ట్రమంతా చూసింది. మీ హయాంలో మహిళలపై ఇన్ని నేరాలు జరిగితే ఒక్కరోజైనా స్పందించారా?

- వైసీపీ పాలనలో మహిళలు, చిన్నారులపై జరిగిన దారుణాలపై నేషనల్ క్రైమ్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ-2023) వెల్లడించిన వాస్తవాలను చూస్తే మహిళా భద్రత విషయంలో జగన్‌రెడ్డికి ఏపాటి చిత్తశుద్ధి ఉందో కళ్లకు కదుతుంది.
- ఎన్‌సీఆర్‌బీ నివేదిక ప్రకారం ఒక్క 2022లోనే మహిళలపై 25,503 నేరాలు జరగ్గా వాటిలో 601 అత్యాచారాలు, 180 అత్యాచార యత్నం ఘటనలు ఉన్నాయి. నాడు దళిత మహిళ హోంమంత్రిగా ఉన్న సమయంలోనే 248 మంది దళిత మహిళలపై తీవ్రమైన దాడులు జరిగాయి..58 మంది దళిత మైనర్లు అత్యాచారానికి గురికావడం జగన్‌రెడ్డి పాలనలో మహిళలు, చిన్నారుల రక్షణ ఏ విధంగా ఉందో తెలుస్తుంది.
- గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జాతీయస్థాయిలో మహిళలపై నేరాల రేటు 66.4 శాతం కాగా ఏపీలో మాత్రం 96.2 శాతం నమోదు కావడం మహిళా భద్రతలో జగన్‌రెడ్డి డొల్లతనాన్ని తెలియజేస్తోంది.
- వైసీపీ పాలనలో 30,196 మంది మహిళల అదృశ్యం మహిళా రక్షణలో జగన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాన్ని తెలియజేస్తోంది.

### ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో గాల్లో దీపం చందాన మహిళల భద్రత

| సంవత్సరం | మహిళలపై నేరాలు | అత్యాచారాలు | మహిళల మిస్సింగ్ | చిన్నారుల మిస్సింగ్ |
|---|---|---|---|---|
| 2019 | 17,746 | 1104 | 6252 | 2186 |
| 2020 | 17,089 | 1105 | 7057 | 2374 |
| 2021 | 17,752 | 1204 | 3358 | 3358 |
| 2022 | 25,503 | 621 | - | - |
| సైకో రెడ్డి పాలనలో మహిళలపై మొత్తం నేరాల సంఖ్య | - | 2,04,414 | | |

- సౌజన్య బొర్రా,
అనలిస్ట్

# క్రీడాకారుల భవితే ముఖ్యం



- శాప్ నిర్వహణంతా ఇకపై ఆన్‌లైన్‌లో..
- ప్రక్షాళన దిశగా అడుగులు: శాప్ ఛైర్మన్

విజయవాడ(చైతన్యరథం): క్రీడాకారుల భవిష్యత్తే శాప్‌కు ముఖ్యమని ఛైర్మన్ అనిమిని రవినాయుడు స్పష్టం చేశారు. స్పోర్ట్స్ అసోసియేషన్లు, రాజకీయ ప్రమేయం కారణంగా క్రీడాకారులు నష్టపోకుండా శాప్ చర్యలు చేపట్టిందన్నారు. దీనికోసం ప్రత్యేక యాప్‌ను క్రీడాకారులకు అందుబాటులోకి తేనున్నట్టు చెప్పారు. విజయవాడ శాప్ కార్యాలయంలో ఎండీ పీఎస్ గిరీషా నిర్వహించిన సమీక్షకు ఛైర్మన్ రవినాయుడు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఛైర్మన్‌కు కీడా యాప్ డిజైన్, పనితీరును శాప్ ఎండీ గిరీషా వివరించారు. దీనిలో భాగంగా అసోసియేషన్స్ మేనేజ్‌మెంట్, ప్లేయర్ల మేనేజ్‌మెంట్, ఈవెంట్ మేనేజ్‌మెంట్, కోచ్ రిజిస్ట్రేషన్, ప్లేయర్ రిజిస్ట్రేషన్, మెడల్స్.. సర్టిఫికెట్ల జారీవంటి అంశాలపై చర్చించారు. అనంతరం శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా శాప్ ఆస్తులు దుర్వినియోగం కాకుండా.. ఆస్తుల వివరాలూ ఆన్‌లైన్‌లో పొందుపరుస్తామన్నారు.

క్రీడాకారుల నమోదునుంచి మెడల్స్, సర్టిఫికెట్ల జారీ, ఇన్సెంటివ్‌ల వరకూ ఆధార్ ఆధారంగా యాప్‌లో ఎప్పటికప్పుడు పరిశీలించుకునేలా అందుబాటులోకి తెస్తామన్నారు. క్రీడాకారులకు ఉపయోగపడేలా యాప్‌లో మరిన్ని సదుపాయాలను వినియోగంలోకి తెస్తామన్నారు. సమీక్షకు ముందు శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్.. ఆ జిల్లాలోని క్రీడాకారిణి సమస్యను శాప్ ఛైర్మన్ దృష్టికి తీసుకురాగా.. సమస్యను పరిష్కరించాలంటూ ఛైర్మన్ రవినాయుడు ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో టీఎస్వో రమణమ్మ, ఈఈ సిద్దయ్య, ఎస్వోలు మహేష్, కోటేశ్వరరావు, సురేంద్ర, ఐటీ ఇంజనీర్ కిషోర్, సూపరింటెండెంట్లు మల్లీశ్వరి, వేణు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధితులకు ఇప్పటి వరకు అయిన మొత్తం ఖర్చు రూ.203 కోట్లు అయితే...

# రూ.534 కోట్లు అవినీతి ఎలా జరిగిందో సమాధానం చెప్పగలవా జగన్‌రెడ్డీ...

| నెం. | సాక్షి కొన్ని అబద్దపు రాతలు | ప్రభుత్వ నిప్పులాంటి నిజాలు |
|---|---|---|
| 1. అసలు పెట్టని భోజనాల ఖర్చు | రూ.368 కోట్లు | రూ.57.4 కోట్లు |
| 2. పంచని అగ్గిపెట్టెలు, కొవ్వొత్తులు | రూ.23 కోట్లు | రూ.23 లక్షలు |
| 3. మంచినీళ్ల బాటిళ్లకు | రూ.26 కోట్లు | రూ.11.22 కోట్లు |
| 4. శానిటేషన్ & డెబ్రీ క్లీనింగ్ | రూ.51 కోట్లు | రూ.18.34 కోట్లు |
| 5. నిత్యావసర సరుకులు పంపిణీ ఖర్చు | రూ.61.28 కోట్లు | రూ.63 కోట్లు |

# సాయంలో చంద్రన్నకు, జగన్‌కు వ్యత్యాసం

| సాయం | టీడీపీ హయాంలో | వైసీపీ హయాంలో |
|---|---|---|
| హెక్టార్ కి | రూ. 25,000 | రూ. 15,000 |
| నీటమునిగిన ఇళ్లకి | రూ.25,000 | రూ.2,000 - రూ.4,000 |
| నిత్యావసర వస్తువులు | 25 కిలోల బియ్యం, లీటర్ పామాయిల్, కిలో కందిపప్పు, ఇలా ఆరు రకాల నిత్యావసర వస్తువులు | 5 కేజీల బియ్యం, 50గ్రా.. కందిపప్పు, 4 బంగాళాదుంపలు, 4 టమోటాలు |
| ఎంఎస్ ఎంఈలకు | రూ.50 వేల నుంచి 1.50 లక్షలు | ఎటువంటి పరిహారం ఇవ్వలేదు |
| చేనేత కార్మికులు | రూ.25 వేలు | రూ.10 వేలు |
| తోపుడు బండ్లు | దెబ్బతిన్న స్థానంలో కొత్తవి | ఎటువంటి పరిహారం లేదు |
| ద్విచక్రవాహనాలకు | రూ.3 వేల | ఎటువంటి పరిహారంలేదు |
| ఆటోలకు | రూ.10 వేలు | ఎటువంటి పరిహారంలేదు |

# జగన్ జల్సాలు... కోట్లాది రూపాయలతో విలాసాలు..

| జల్సాలు | ఖర్చు |
|---|---|
| సచివాలయాలకు వైసీపీ రంగులు వేసేందుకు, తొలగించేందుకు | రూ.3,000 కోట్లు |
| సర్వేరాళ్ల మీద జగన్ ఫోటోలకు ఖర్చు | రూ.700 కోట్లు |
| రుషికొండపై విలాసవంతమైన భవన నిర్మాణం | రూ.600 కోట్లు |
| ఐదేళ్లలో సాక్షి దినపత్రికకు ప్రకటనల చాటున దోచిపెట్టింది | రూ.500 కోట్లు |
| పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ ఫోటోలు | రూ.13 కోట్లు |
| ఐదేళ్లలో తాడేపల్లి ప్యాలెస్ కోసం ప్రభుత్వ ఖర్చులు | రూ.15.25 కోట్లు |
| జగన్ జమానాలో ఎగ్ పఫ్ లు తినడానికి అయిన ఖర్చు | రూ.3.6 కోట్లు |
| మద్యం షాపుల్లో ఎలుకలు పట్టడానికి అయిన ఖర్చు | రూ.1.36 కోట్లు |
| జగన్ ఫ్యామిలీతో పర్సనల్ టూర్ ఖర్చు | రూ.22.52 లక్షలు |
| ప్యాలెస్‌లో తాత్కాలిక పనుల ఖర్చు | రూ.22.50 లక్షలు |
| మొత్తం | రూ.4,878.23 కోట్లు |

చైతన్యరథం

# నవరాత్రి ఉత్సవాలపై 90 శాతం పైగా భక్తులు సంతృప్తి

◆క్యూ లైన్‌లో భక్తులతో మాట్లాడిన ఎంపి కేశినేని, హోం మంత్రి అనిత

◆స్వయంగా సదుపాయాల పరిశీలన



విజయవాడ (చైతన్యరథం): దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఇంద్రకీలాద్రిపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సదుపాయాలు, ఏర్పాట్లపై భక్తులు తొంభై శాతంకిపై సంతృప్తి వ్యక్తం చేశారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. ఇంద్రకీలాద్రి పై బుధవారం అమ్మవారిని దర్శించుకున్న తర్వాత హోం మంత్రి వంగలపూడి అనితతో కలిసి కొండ దిగువ నుంచి పైవరకు ఉన్న భక్తుల క్యూ లైన్ లను పరిశీలించి వారితో మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ సృజన, ఈవో కె.ఎస్.రామారావుకి ఎంపి కేశినేని శివనాథ్ పలు సూచనలు, సలహాలు అందించారు. కొండపైన దర్శనం కోసం క్యూ లైన్‌లో వచ్చే భక్తులను ఏర్పాట్లపై, దర్శన సమయంపై ఎంపి కేశినేని శివనాథ్ అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులతో మాట్లాడుతూ వారికి పాలు పంపిణీ చేశారు. ఇంద్రకీలాద్రిపై భక్తులకి పంపిణీ చేసే పాల కేంద్రాన్ని సందర్శించి తనిఖీ నిర్వహించారు. అలాగే అమ్మవారి దర్శనం చేసుకుని కిందకి వచ్చే భక్తులతో మహామంటపం దగ్గర మాట్లాడి వారి అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారు. వయోభేధం లేకుండా మహిళలు, వృద్ధులు, యువతీ యువకులందరీ అభిప్రాయులు అడిగి తెలుసుకున్నారు. క్యూ లైన్ లో ఏర్పాటు చేసిన సౌకర్యాలు, సదుపాయాలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేయటంపై ఎంపి కేశినేని శివనాథ్, హెూమ్ మంత్రి అనిత వారికి కృతజ్ఞతలు తెలిపారు. మూల నక్షత్రం నాడు భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో విఐపి పాసులు రద్దు చేయటం జరిగిందని భక్తులకి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... శరన్నవరాత్రులలో అత్యంత విశేషమైన మూలా నక్షత్రం రోజు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రద్దీని నియంత్రించేందుకుగాను తాము ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన టీడీపీ నేతలు

◆రూ.5లకే నాణ్యమైన భోజనం అందజేత



కళ్యాణదుర్గం (చైతన్యరథం): సామాన్య ప్రజల కడుపు నింపేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5 రూపాయలకే నాణ్యమైన భోజనం పెట్టేందుకు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను బుధవారం కళ్యాణదుర్గం పట్టణంలోని బళ్లారి రోడ్డులో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిర్మించిన క్యాంటీన్‌ను నియోజకవర్గ శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. భోజనం చేసే వారి కోసం ఫిల్టర్ వాటర్ ను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తన సొంత నిధులు వెచ్చించి తాగునీటి ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రారంభించారు. అన్న క్యాంటీన్ ప్రారంభానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే అమిలినేని పార్టీ నాయకులతో కలసి అన్న క్యాంటీన్‌లో భోజనం వడ్డించి, అక్కడే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

◆పరిష్కార వేదిక కార్యక్రమం చేపట్టిన టీడీపీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్

తాడికొండ (చైతన్యరథం) : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు స్వయంగా అర్జీలు స్వీకరిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం మేడికొండూరు గ్రామంలోని వేణుగోపాల స్వామి కల్యాణ మండపంలో నిర్వహించిన పరిష్కార వేదికకు ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభించింది. ఒక్క బుధవారమే 270 అర్జీలు ప్రజలు ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ కు అందించారు. తమ సమస్యలను పలువురు నేరుగా ఎమ్మెల్యేకి విన్నవించుకున్నారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు పంపి పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.



# జగన్ రాక్షస పాలనపోయి మళ్లీ చంద్రన్న పాలన వచ్చింది

◆రామరాజ్యం రావడంతో వేడుకగా దసరా పండుగ

◆సుగాలీ ఆడపడుచులకు శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ దసరా కానుక

◆మహిళలకు చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో జగన్ రాక్షస పాలన అంతానికి గుర్తుగా ఈ దసరాను ప్రజలంతా ఎంతో సంతోషంతో చేసుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో జగన్ రాక్షస పాలనపోయి మళ్లీ చంద్రన్న పాలన, రామరాజ్యం వచ్చిందని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండటానికి బాటలు వేస్తున్నామన్నారు. దసరా పండగను పురస్కరించుకుని వినుకొండ శివారులోని అతిథిగృహం వద్ద బుధవారం శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుగాలీ ఆడపడుచులకు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చీరలు పంపిణీ చేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో దసరా జరుపుకోవాలని చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని ఆ అమ్మవారిని కోరుకుంటున్నానని తెలిపారు. ఈసారి దీపావళికి ప్రతి ఇంటికి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేయబోతున్నారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో మహిళలకు ఎన్నో పథకాలు అందిస్తున్నామన్నారు. గతంలో చంద్రబాబు 500కిపైగా జనాభా ఉన్న తండాలను పంచాయతీలు చేసి సిమెంట్ రోడ్లు వేశారని, సైడ్ కాల్వలు కట్టించారన్నారు. జగన్‌రెడ్డి పాలనలో ఒక్క తండాలో కూడా చిన్న రోడ్డు కూడా వేసిన పాపాన పోలేదన్నారు. ఇదే సమయంలో నియోజకవర్గం పరిధిలో ఎవరైనా ఆడపిల్లల జోలికెళితే తాటతీస్తామని హెచ్చరించారు. గ్రామాల అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. చదువుకున్న పిల్లలకు ఉద్యోగాలు రావాలన్న, వారి భవిష్యత్తు బాగుండాలన్న చంద్రన్న చల్లని పాలన, ఎన్డీఏ పాలనను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# అభివృద్ధికి ఆటంకంగా మారిన గత ప్రభుత్వ వైఫల్యాలు

◆మండిపడ్డ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

కాకినాడ (చైతన్యరథం): గత ప్రభుత్వ పాలకుల వైఫల్యాలే నేడు అభివృద్ధికి ఆటంకంగా మారాయని టీడీపీ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం చేసిన అరాచక అవినీతి వల్ల అభివృద్ధిలో వెనక పడడంతో కొత్తగా వచ్చిన తమ కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఎంతో ఆశలు పెట్టుకున్నారని అందువల్లే వేగంగా అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నారని తెలిపారు. బుధవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఉభయ గోదావరి జిల్లాల పట్టబద్ధుల ఎమ్మెల్సీ ఎన్నికలపై ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కూటమి నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి గోదావరి జిల్లాతో పాటు కాకినాడ జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ... అరాచక వైసీ ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి సాధించలేదని తమ ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని ఆ అభివృద్ధి వేగంగా జరగాలని వారు కోరుకంటున్నారని చెప్పారు. పట్టభద్రులను ఓటరుగా నమోదు చేయాలని సుభాష్ సూచించారు. అందరు కలిసి పట్టభద్రుల ఎన్నికకు అభ్యర్థిని ఎంపిక చేస్తామని మంత్రి సుభాష్ తెలిపారు.

### నాడు వైసీపీ వారే బాగుపడ్డారు : మాజీమంత్రి యనమల రామకృష్ణుడు

ప్రస్తుతం ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై చర్చించామని దీనికి ప్రతి నియోజకవర్గంలో ఆ ఎమ్మెల్యే బాధ్యత వహించి పట్టబద్రుల జాబితాను సిద్ధం చేయాలని సూచించామన్నారు. గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఇప్పటి ప్రభుత్వం అనేక అవస్థలు పడాల్సి వస్తుందని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో సమస్యలు అధికంగా ఉన్నా హామీలు అమలులో ముందుంటామని, కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంకా నిధులు రావాలని వాటిని సాధించుకుంటే రాష్ట్రాభివృద్ధి వేగంగా జరుగుతోందన్నారు. ప్రజలు అర్థంచేసుకొని అంత వరకు ఓపిక పట్టాలని సూచించారు. అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఆంధ్ర ముందు ఉండాలనే కూటమి లక్ష్యంగా ఆయా నేతలు పనిచేస్తున్నారని యనమల చెప్పారు. గడచిన ఐదేళ్ల టీడీపీ హయాంలో 10.2% ఆర్థిక అభివృద్ధి ఉండగా అది కాస్త గడిచిన ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ కాలంలో మైనస్ నాలుగు శాతానికి పడిపోయిందని యనమల ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క వైసీపీ పార్టీ వారే బాగుపడ్డారని... ప్రజలు మాత్రం అప్పులు ఊబిలో కూరుకుపోయారని అన్నారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు, వరుపుల సత్యప్రభ, నాయకులు చిక్కాల రామచంద్రరావు, నురుకుర్తి వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి ఏసుదాసు, చప్పిడి వెంకటేశ్వరరావు, రామదేవు సీతయ్య దొర, ఎండి జహీరుద్దీన్ జిలాని, పెంకె శ్రీనివాస్ బాబా, కటకంశెట్టి బాబి తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

◆ఒంగోలులో నాలుగు నూతన ఆర్టీసీ సర్వీసులను ప్రారంభించిన దామచర్ల

ఒంగోలు (చైతన్యరథం): ఎన్నికల హామీల్లో ప్రధానమైన మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం త్వరలోనే అమలులోకి రానుందని టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు వ్యాఖ్యానించారు. బుధవారం సాయంత్రం ఒంగోలు నగరంలోని ఆర్టీసీ బస్ స్టాండ్‌లో నాలుగు స్టార్ లైన్ ఏసీ నూతన బస్ సర్వీసులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు ప్రకాశం జిల్లాకు 108 కొత్త బస్సులను కేటాయించడం జరిగిందని, అందులో 22 బస్సులను ఒంగోలు డిపోకు కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఒక బస్సు కొన్న పాపాన పోలేదు ప్రజలు అరకొర బస్సులతో ప్రయాణం చేయలేక చాలా ఇబ్బందులు పడ్డారని మండిపడ్డారు. ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం మరియు సుఖవంతమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఆర్ ఎమ్, డీఎమ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆలపాటికి అఖండ విజయం అందిద్దాం

## ◆శ్రేణులకు టీడీపీ ఎమ్మెల్యే గద్దె పిలుపు

విజయవాడ (చైతన్యరథం): కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో దిగుతున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు అఖండ విజయం చేకూరుద్దామని... ఆ దిశగా కూటమి శ్రేణులు పనిచేయాలని శాసనసభ్యులు గద్దె రామమోహన్ పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం అశోకనగర్‌లోని తూర్పు టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ నేతృత్వంలో కూటమి శ్రేణులకు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అలపాటి రాజేంద్ర ప్రసాద్ పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ... అలపాటి రాజా, తాను 1994లో ఎమ్మెల్యేలుగా తొలిసారి గెలిచామని, ఆనాటి నుంచి కూడా ఆయనతో తనకు మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. గత వైసీపీ పాలనలో టీడీపీ శ్రేణులపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతుంటే చంద్రబాబుకు అత్యంత దగ్గరగా ఉండి, న్యాయ విభాగానికి నాయకత్వం వహించి కార్యకర్తలకు అండగా నిలిచారన్నారు. తెనాలి సీటు ఆయనకు రాకపోయినప్పటికి నిరుత్సాహపడకుండా నాదేండ్ల మనోహర్ గెలుపుకు కృషి చేశారని అన్నారు. మంచి వ్యక్తిత్వం కలిగిన రాజాను ఎమ్మెల్సీగా గెలిపించుకోవాల్సిన బాధ్యత కూటమి శ్రేణులపై ఉందన్నారు.

**ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలి : కేశినేని శివనాథ్ (చిన్ని)**

చంద్రబాబునాయుడు సీఎం అయ్యాక ఎన్నో మార్పులు తెచ్చారన్నారు. తిరుపతి, దసరా ఉత్సవాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని




ఏర్పాట్లు చేశారు. చాలా మంది ఎమ్మెల్సీ ఓట్లు నమోదు చేసుకోవడం లేదు, దాని బాధ్యతను కూటమి శ్రేణులు తీసుకోవాలన్నారు. విజయవాడ తూర్పులో ఆలపాటి రాజాకు అత్యధికంగా మెజార్టీ వస్తుందని కేశినేని చిన్ని ధీమా వ్యక్తం చేశారు. ఆయన చేసిన త్యాగానికి అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపిద్దామని శ్రేణులను కోరారు.

**కోడిగుడ్డుపై ఈకలు పీకుతున్న వైసీపీ బ్యాచ్ : ఆలపాటి రాజేంద్రప్రసాద్**

గత ఎన్నికల్లో కూటమి శ్రేణులు కసితో పనిచేసి రాష్ట్రానికి పట్టిన పీడను వదిలించారని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అలపాటి రాజేంద్ర ప్రసాద్ వ్యాఖ్యానించారు. గత పాలనలో వైసీపీ వారి మాటల్లో భావదారిద్యం, భాషా దారిద్ర్యంతో ప్రజలు సిగ్గుపడ్డారన్నారు. 151 మంది వైసీపీ ఎమ్మెల్యేలు గాంధారీపుత్రులుగా మారి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఏనాడు లేని విధంగా ప్రజలు తీర్పునిచ్చి కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారన్నారు. వరదల్లో చంద్రబాబు ఒక యువకుడిలా పనిచేసి 12 రోజుల్లో యథాస్థానానికి తీసుకువచ్చారన్నారు. అప్పుడు బయటకురాని వైసీపీ నేతలు నేడు రోడ్లపైకి వచ్చి తప్పుడు ప్రచారాలు చేస్తూ కోడిగుడ్డుపై ఈకలు పీకుతున్నారన్నారు. పదవులు లేకపోయినా పార్టీయే తమదని భావించి వెన్నుదన్నుగా నిలిస్తున్న శ్రేణలంతా కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన గెలుపుకు కృషిచేసి మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు.

జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ... అలపాటి రాజా చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడు, మాజీ మంత్రి అయినప్పటికీ ఎక్కడా కూడా బేసజానికి పోకుండా తెనాలిలో నాదెండ్ల గెలుపుకు కృషిచేశారన్నారు. అలపాటి రాజా తమ జనసేనపార్టీకి సీటు త్యాగం చేశారని వారి త్యాగానికి ప్రతిఫలంగా రాజాను గెలిపించుకునే బాధ్యత జనసేన తీసుకుంటుందన్నారు. జిల్లాపరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ... ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి రాజా గెలుపు నల్లేరుపై నడకేనన్నారు. జనరల్ ఎన్నికల్లో ఎంత ఉత్సాహంగా పనిచేశారో అంతే ఉత్సాహంగా ఎమ్మెల్సీ ఓట్లు నమోదు చేయించి, గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు, పోతంశెట్టి నాగేశ్వరరావు, గద్దె క్రాంతికుమార్లతో పాటు పలువురు కార్పొరేటర్లు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేమిరెడ్డి దంపతుల గొప్ప మనసు

- ◆ 4వేల మంది టీటీడీ ఉద్యోగులకు వస్త్ర బహుకరణ
- ◆ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏటా వస్త్రాలు అందిస్తున్న వేమిరెడ్డి దంపతులు
- ◆ దాతృత్వం పరంగా వేమిరెడ్డి కుటుంబం ఎప్పుడూ ముందుంటుంది : అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి

నెల్లూరు (చైతన్యరథం): పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు గొప్ప మనసు చాటుకున్నారు. అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడు, కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి సేవలో పాల్గొంటున్న దాదాపు 4,000 వేలమంది తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులు, సిబ్బందికి వస్త్ర బహుకరణ కార్యక్రమం చేపట్టారు. బుధవారం ఉదయం ఎంపీ వేమిరెడ్డి దంపతులు.. టీటీడీ ఈవో శ్యామలరావు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి చేతులమీదుగా టీటీడీ స్టాఫ్, వాహన బేరర్స్, అర్చకులు, లడ్డూ పోటు వర్కర్స్, కల్యాణకట్టలో విధులు నిర్వహించే సిబ్బంది, అలాగే బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటున్న ఇతర విభాగాల సిబ్బందికి వారు వస్త్రాలు అందించారు. తమ సేవలు గుర్తించి ఏటా వస్త్ర బహుకరణ నిర్వహిస్తున్న వేమిరెడ్డి దంపతులకు ఆయా ఉద్యోగులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. గత 5 సంవత్సరాలుగా టీటీడీ ఉద్యోగులకు వస్త్ర బహుకరణ నిర్వహిస్తున్నామని చెప్పారు. స్వామివారికి సేవలు చేసే వారికి సేవ చేయడం చాలా సంతోషంగా ఉంటుందన్నారు. అందుకే వాహన బేరర్స్, అర్చకులు వంటి అన్ని విభాగాల సిబ్బందికి వస్త్ర బహుకరణ చేపట్టామన్నారు. అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి మాట్లాడుతూ.. ఎంతో గొప్ప మనసుతో శ్రీవారి సిబ్బందికి వేమిరెడ్డి దంపతులు వస్త్ర బహుకరణ నిర్వహించడం చాలా సంతోషదగ్గ విషయమన్నారు. బ్రహ్మోత్సవాలు అంటే పండుగ వాతావరణమని, ఇలాంటి వాతావరణంలో కొత్త బట్టలు పెట్టడం హర్షణీయమన్నారు. దాతృత్వం పరంగా వేమిరెడ్డి కుటుంబం ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు. వేంకటేశ్వరస్వామివారి పట్ల అచంచలమైన భక్తి విశ్వాసాలు కలిగి ఉన్న వేమిరెడ్డి దంపతులకు శ్రీవారి ఆశీసులు ఎప్పుడూ ఉంటాయని ఆకాంక్షించారు. అనంతరం సిబ్బందికి వస్త్ర బహుకరణ నిర్వహించారు. కార్యక్రమంలో టీటీడీ ఉద్యోగులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## బత్తుల రాజశేఖర్ గెలుపునకు కృషి చేయాలి

**◆ఏలూరులో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పరిచయ కార్యక్రమం**

ఏలూరు (చైతన్యరథం): త్వరలో జరగనున్న ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో దిగుతున్న పేరా బత్తుల రాజశేఖర్ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ముఖ్య అతిథులుగా పాల్గొని అభ్యర్థిని ఎన్డీయే శ్రేణులకు పరిచయం చేశారు. రాజశేఖర్ విజయానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఓటర్ నమోదులో శ్రేణులు ప్రత్యేక చొరవ చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, రెడ్డి సుబ్రమణ్యం, పితాని సత్యన్నారాయణ, చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణ, సొంగా రోషన్, బొలిశెట్టి శ్రీను, పత్సమట్ల ధర్మరాజు, మంతెన రామరాజు, బూరుగుపల్లి శేషారావు, వలవల బాబ్జీ, ఘంటా మురళీ, బొరగం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక సంఘం అభివృద్ధి ధ్యేయం

**◆ ఎమ్మెల్యే విజయ్ చంద్ర**



పార్వతీపురం (చైతన్యరథం): పురపాలక సంఘ అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర కోరారు. పార్వతీపురం పురపాలక సంఘంలో వివిధ శాఖల అధికారులతో ఆయన సమావేశంలో నిర్వహించారు. పట్టణంలో పారిశుధ్యానికి ప్రాధాన్యత మరింత పెంచాలని లక్ష్యంగా సంబంధిత అధికారులు సిబ్బంది పని చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. తాగునీటి వెతలపై ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నీటి సమస్య లేకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉండకూడదని ఆర్థిక భారం పడకూడదని చెత్త పనులు రద్దు చేసిందని గత ప్రభుత్వం సామాన్య మధ్యతరగతి వర్గాలపై చెత్త పన్ను విధించి ఆర్థిక భారం అవుతుందని దాని నుంచి కూటమి ప్రభుత్వం ఉపశమనం కలిగించిందని ఎమ్మెల్యే వివరించారు. వీధి దీపాల నిర్వహణ సక్రంగా ఉండాలని ఎక్కడైనా లైట్లు పాడైతే తక్షణ వాటిని ఏర్పాటు చేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే పన్నుల విషయంలో తొలిత నుంచి ప్రణాళిక బద్ధంగా వెళ్లి పురపాలక ఆర్థిక పరిపుష్టికి ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వివిధ శాఖలపై ఉన్న సమస్యలను ప్రస్తావించారు వాటి పరిష్కారానికి ఎటువంటి చర్యలు చేపట్టాలి అన్న అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## మహిళా సాధికారత కోసం ఉద్యమించిన జ్యోత్స్న మరణం బాధాకరం

**◆మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**

విజయవాడ (చైతన్యరథం): రాజస్థాన్ వెళ్లిన విజయవాడ న్యాయవాదులు బస్సు ప్రమాదానికి గురై ప్రమాదంలో ప్రముఖ న్యాయవాది, ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలూ) అధ్యక్షుడు సుంకర రాజేంద్రప్రసాద్ సతీమణి, సేఫ్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు జ్యోత్స్న దుర్మరణం చెందడం బాధాకరమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం నాడు విజయవాడ వారి స్వగృహం నందు ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జ్యోత్స్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టడం కాంగ్రెస్ నైజం

◆ప్రధాని మోదీ ధ్వజం

నాగ్‌పూర్: భారతదేశాన్ని కాంగ్రెస్ పార్టీ కుల, మత ప్రాతిపదికన విభజించేందుకు ప్రయత్నిస్తోందని ప్రధాని మోదీ ఆరోపించారు. హిందువుల మధ్య చిచ్చుపెట్టి తగాదాలు సృష్టించేందుకు వచ్చిన ప్రతి అవకాశాన్నీ వాడుకుంటోందని ఆయన మండిపడ్డారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో బుధవారం 10 మెడికల్ కళాశాలల ప్రారంభోత్సవం సహా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు.

'సర్వజన్ హితయే, సర్వజన్ సుఖయే' అనే సనాతన భావాన్ని విచ్చినం చేసేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని ప్రధాని మోదీ ఆగ్రహించారు. ఆ పార్టీ పూర్తిగా మతతత్వ, కులతత్వ ప్రాతిపదికన ఎన్నికల్లో పోరాడుతోందని ధ్వజమెత్తారు. హిందూ సమాజాన్ని విభజించి తమ గెలుపు ఫార్ములాగా మార్చుకోవడమే కాంగ్రెస్ రాజకీయ అజెండా అని అన్నారు. సర్వజన్ హితయే- సర్వజన్ సుఖాయే అనే భారతీయ సంప్రదాయాన్ని ఆ పార్టీ నేతలు అణచివేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆయన చెప్పారు.

### రూ.7.600 కోట్లతో అభివృద్ధి పనులు

ఈ సందర్భంగా మహారాష్ట్రలో 10 వైద్య కళాశాలల ప్రారంభోత్సవం



సహా రూ.7,600కోట్ల విలువైన పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ముందుగా ఆయన 10 వైద్య కళాశాలలను ప్రారంభించారు. ముంబై, నాసిక్, జల్నా, అమరావతి, గడ్చిరోలి, బుల్దానా, వాషిం, భండారా, హింగోలి, అంబర్‌నాథ్ (థానే)లలో వైద్య కళాశాలలను మోదీ ఏకకాలంలో ప్రారంభించారు. నాగ్‌పూర్‌లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టును అప్‌గ్రేడ్ చేసేందుకు రూ.7వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే పనులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. దీని ద్వారా విమానాశ్రయం అప్‌గ్రేడ్, విమానయానం, పర్యాటకం, లాజిస్టిక్స్, హెల్త్‌కేర్‌తో సహా బహుళ రంగాల్లో నాగ్‌పూర్, విదర్భ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా షిర్డీ విమానాశ్రయంలో రూ.645 కోట్లతో ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ నూతన భవనానికీ నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. షిర్డీకి వచ్చే పర్యాటకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు కల్పించడంలో ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

### ఊపందుకున్న ప్రచారం

ఇదిలావుండగా మహారాష్ట్ర ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉండడంతో అన్ని పార్టీలు దూకుడు పెంచాయి. అయితే ఈ కార్యక్రమంలో భాగంగా కొన్నేళ్లుగా మహాయుతి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రధాని మోదీ ప్రస్తావించారు. మహారాష్ట్రలో మెట్రో విస్తరణ, విమానాశ్రయాలను అప్‌గ్రేడ్ చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, సౌరశక్తి, టెక్స్‌టైల్స్‌కు సంబంధించి పలు పథకాలు ప్రారంభిస్తున్నామని అన్నారు. అతిపెద్ద కంటైనర్ పోర్ట్ వధావన్ పోర్టుకు పునాది వేశామని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేశామని, కేంద్ర ప్రభుత్వం మరాఠీ భాషకు శాస్త్రీయ భాష హోదా కల్పించిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు.

# మోదీని కలిసిన హర్యానా సీఎం నయబ్ సింగ్ సైనీ



న్యూఢిల్లీ: హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంతో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నయబ్ సింగ్ సైనీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఢిల్లీలోని ఆయన నివాసంలో బుధవారం కలుసుకున్నారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ మోదీ నాయకత్వంలో బీజేపీ హ్యాట్రిక్ విజయాన్ని సాధించడంపై ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, హోం మంత్రి అమిత్‌షా, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టార్ కూడా ఈ సందర్భంగా హాజరయ్యారు.

హర్యానాలో బీజేపీ ఘన విజయం మోదీకి దక్కుతుందని, గత పదేళ్లలో ప్రధాని విధానాలు, పథకాలతో పేదలు, యువకులు, మహిళలు ఎంతో లబ్ధి పొందారని ప్రధానితో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ సైని అన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి మోదీ పథకాలు అందుతున్నాయని, ఆయన పథకాలు, ఆయన పట్ల ప్రజలకున్న అపారమైన ప్రేమే ఈ విజయానికి కారణమని చెప్పారు. హర్యానా ప్రజలు, పార్టీ కోసం అహరహం కృషి చేసిన కార్యకర్తలకు రుణపడి ఉంటానని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనే వాతావరణాన్ని కొందరు సృష్టించారని, అయితే మోదీ నాయకత్వంలో పదేళ్లలో తాము చేసిన పనులే తమను గెలిపిస్తాయనే నాలుగు రోజుల క్రితం తాను చెప్పిన మాటలను ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా తాను చేయాల్సింది తాను చేశానని, పార్లమెంటరీ బోర్డు, ఎమ్మెల్యేలు తమ నేతలను ఎన్నుకుంటారని, పార్లమెంటరీ బోర్డు తీసుకునే నిర్ణయానికి ప్రతిఒక్కరూ కట్టుబడి ఉంటారని చెప్పారు. పరిశీలకులు వస్తారని, ఏమి జరుగుతుందో చూద్దామని మరో ప్రశ్నకు సమాధానంగా సైనీ చెప్పారు.



# రైలును పట్టాలు తప్పించేందుకు కుట్ర

◆పట్టాలపై సిమెంట్ దిమ్మెలను ఢీకొట్టిన గూడ్స్ రైలు

◆రాయ్‌బరేలిలో దుండగుల దుశ్చర్య

రాయ్‌బరేలి: ఇటీవల దేశంలో రైలు ప్రమాదాలకు దారి తీసేలా కుట్రపూరిత ప్రయత్నాలు ఆందోళన కలిగిస్తున్నాయి. రైళ్లను పట్టాలు తప్పించేందుకు దుండగులు దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. ట్రాక్‌లపై గ్యాస్ సిలిండర్లు, ఇనుప పట్టీలు ఉంచుతూ రైళ్లను పట్టాలు తప్పించేందుకు కుట్రలు పన్నుతున్నారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ సహా పలు రాష్ట్రాల్లో ఇలాంటి ఘటనలు ఇప్పటికే అనేకం వెలుగు చూశాయి. తాజాగా ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో ఇలాంటి ఘటనే మరొకటి వెలుగు చూసింది. రాయ్‌బరేలిలోని లక్ష్మణ్‌పూర్‌లో ఈ ఘటన బుధవారం చోటుచేసుకుంది. రైలు పట్టాలపై దుండగులు పెద్ద సిమెంట్ దిమ్మెలను ఉంచారు. ఆ ట్రాక్‌పై వెళ్లిన ఓ గూడ్స్ రైలు సిమెంట్ దిమ్మెలను ఢీకొట్టింది. అయితే, ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సమీపంలోని పొలాల్లోనుంచి ఈ సిమెంట్ స్లాబ్‌లను తీసుకొచ్చి ట్రాక్‌పై పడేసినట్లు అనుమానిస్తున్నారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. నిందితుల్ని పట్టుకునే ప్రయత్నం చేస్తోంది.

# బీజేపీకి ఇద్దరు ఇండిపెండెంట్ల మద్దతు

◆హర్యానాలో కమలానికి పెరిగిన బలం



చండీగఢ్: హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో 48 స్థానాలతో బీజేపీ హ్యాట్రిక్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. కాగా ఈ ఎన్నికల్లో గెలిచిన ఇద్దరు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు బుధవారం బీజేపీలో చేరారు. స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన "దేశంలోనే అతి సంపన్న మహిళా ఎమ్మెల్యే సావిత్రి జిందాల్ సైతం బీజేపీకి మద్దతు ప్రకటించే అవకాశం ఉంది.

బీజేపీకి మరింత బలం చేకూరుస్తూ స్వతంత్ర ఎమ్మెల్యేలు దేవేందర్ కద్యాన్, రాజేష్ జూన్‌లు బీజేపీలో చేరారు. బీజేపీ తిరుగుబాటు అభ్యర్థిగా గనౌర్ నుంచి కద్యాన్ పోటీ చేసి గెలుపొందగా, బహదూర్‌గఢ్ నుంచి బీజేపీ అభ్యర్థిపై పోటీ చేసి రాజేష్ జూన్ గెలిచారు. వీరువురూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్‌లాల్ బదోలి సమక్షంలో హర్యానా ఇన్‌చార్జి ధర్మేంద్ర ప్రధాన్ నివాసంలో కమలం పార్టీలో చేరారు. కాగా, సావిత్ర జిందాల్ గత మార్చిలో బీజేపీలో చేరినప్పటికీ ఆమెకు పార్టీ టిక్కెట్ రాకపోవడంతో హిసార్ నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలుపొందారు. 2005, 2009లో ఇదే నియోజకవర్గం నుంచి సావిత్రి జిందాల్ గెలుపొందారు. బీజేపీలో ఆమె చేరాలని కోరుకుంటున్నారా అనే దానిపై ఆమెను సంప్రదిస్తునట్టు బదోలి తెలిపారు.

హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 48 సీట్లతో సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు అవసరమైన మెజారిటీ మార్క్‌ను దాటేసింది. తాజాగా ఇండిపెండెంట్లు చేరడంతో ఆ పార్టీకి మరింత బలం చేకూరుతోంది. కాగా, 37 సీట్లతో రెండవ స్థానంలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ మాత్రం ఈ ఎన్నికల ఫలితాలను తాను అంగీకరించడం లేదని, కౌంటింగ్ ప్రక్రియలో అనేక అవకతవకలు జరిగాయని ఆరోపిస్తోంది.

# టూరిస్ట్ వ్యాన్, కారు ఢీకొని ఐదుగురు మృతి

◆ మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారు



తిరుపూర్: తమిళనాడు రాష్ట్రంలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. తిరుపూర్ జిల్లాలోని మతుకళం సమీపంలో టూరిస్ట్ వ్యాన్, కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఓ కుటుంబం తమ బంధువుల ఇంట్లో సంతాప కార్యక్రమం కోసం పళని వెళ్లారు. కార్యక్రమం ముగించుకుని తిరిగి వస్తున్న సమయంలో వీరి కారును టూరిస్ట్ వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియా తెలిపింది. ఈ ఘటనలో టూరిస్ట్ వ్యాన్‌లో ఉన్న 20 మంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మదతుకులం పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ట్రైనీ వైద్యురాలిపై హత్యాచారం ఘటనకు నిరసనగా దేశ వ్యాప్తంగా వైద్యుల నిరాహార దీక్ష

కోల్‌కతా: దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతాలోని ఆర్‌జీ కార్ మెడికల్ వైద్య కళాశాలలో ట్రైనీ వైద్యురాలిపై హత్యాచారం ఘటనకు నిరసనగా జూనియర్ వైద్యులు నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ.. గత శనివారం నుంచి వైద్యులు దీక్ష చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వారికి దేశవ్యాప్తంగా వైద్యులు మద్దతు తెలిపారు. ఈ మేరకు ఢిల్లీలో వైద్యులు దీక్ష చేపడుతున్నారు.

ఢిల్లీలోని మౌలానా అజాద్ మెడికల్ కాలేజీ,




గురుతేజ్ బహదూర్ ఆసుపత్రికి చెందిన వైద్యులు బుధవారం ఒక రోజు నిరాహార దీక్ష ప్రారంభించారు. నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన చేపట్టారు. ఇదే సమయంలో ఢిల్లీలోని ఎయిమ్స్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ సాయంత్రం 6 గంటలకు జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో క్యాండిల్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపింది.

మౌలానా అజాద్ మెడికల్ కాలేజీ ఆర్‌డీఏ ప్రెసిడెంట్ అపర్ణా సెటియా మాట్లాడుతూ.. 'బెంగాల్‌లో నిరాహార దీక్ష చేస్తున్న జూనియర్ వైద్యులకు మా మద్దతు తెలియజేస్తున్నాం. ఇందులో భాగంగానే ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ నిరాహార దీక్షలు చేపట్టాం. దీక్ష సమయంలో ఆహారం, మంచి నీటికి దూరంగా ఉంటాం' అని తెలిపారు. మరోవైపు వైద్యుల ఆందోళనకు మద్దతుగా ఎమ్ఏఎమ్‌సీ పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

మరోవైపు ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్.. బెంగాల్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. నిందితులపై ఎలాంటి చర్యలూ తీసుకోకుండా అలసత్వం ప్రదర్శిస్తోందని మండిపడింది. జూనియర్ డాక్టర్లకు సంఘీభావంగా వైద్యుల న్యాయం, భద్రత, గౌరవం కోసం ముందుండి పోరాడతామని స్పష్టం చేసింది.